విద్యుత్ కోతలు.. రైతుల వెతలు !

- నీరందక ఎండుతున్న పొలాలు
- ఆందోళనలో అన్నదాతలు

నడిగూడెం : నడిగూడెం మండల పరిధిలోని పలు గ్రామాల్లో కొద్ది రోజులుగా విద్యుత్ కోత విధిస్తుండడంతో వరి పొలాలు ఎండిపోతున్నాయి. వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి సాగు చేపట్టిన తరుణంలో విద్యుత్ కోత విధిస్తుండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడంతో మరమ్మతులు ఆలస్యం కావడంతో పంటకు నీరందకపోవడంతో రైతుల పరిస్థితి ఆందోళనకరంగా మారింది. ప్రధానంగా మండల పరిధిలోని నాన్‌ఆయకట్టు గ్రామాలైన కరివిరాల, నారాయణపురం, కాగితరామచంద్రాపురం, చెన్నకేశ్వాపురం, వేణుగోపాలపురం, బృందావనపురం గ్రామాలలో బోర్లు, బావుల కింద వేల ఎకరాల్లో రైతులు వరి సాగు చేపట్టారు. 20 రోజులుగా మోటార్లకు విద్యుత్ సరఫరా ఇష్టారాజ్యంగా కోత విధిస్తుండడంతో పొట్టదశలో ఉన్న పొలాలు ఎండుతున్నాయి. విద్యుత్ సరఫరా ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందోనని తెలియని పరిస్థితి నెలకొన్నదని రైతులు అంటున్నారు. బావుల్లో, బోర్లలో నీరు పుష్కలంగా ఉన్నా విద్యుత్ కోత విధిస్తుండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పొట్ట దశకు చేరిన పొలాలు ఎండిపోతుండడంతో తమ పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ మోటార్లు కూడా కాలిపోతున్నాయి. ఇకనైనా సంబంధిత అధికారులు అప్రకటిత విద్యుత్ కోతను నిలిపి వేయాలని రైతులు కోరుతున్నారు.


కరివిరాల వద్ద ఎండిపోతున్న వరి పొలం


నారాయణపురం వద్ద ఎండుతున్న వరి పొలం

మూడు ఎకరాలు ఎండిపోయింది

కొద్ది రోజులుగా విద్యుత్ కోత ఇష్టారాజ్యంగా విధిస్తున్నారు. దీంతో మా విద్యుత్ మోటార్లకు విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్‌ఫార్మర్ రెండు సార్లు కాలిపోయింది. దీంతో పొలాలకు నీటి సరఫరా ఇబ్బందిరంగా మారింది. నాకున్న మూడు ఎకరాలు వరి పొలం ఎండిపోయింది.



–కలకొండ ముత్తయ్య, కరివిరాల

విద్యుత్ సరఫరా చేయాలి

మా గ్రామంలో బోర్లు, బావులకు సరఫరా అయ్యే విద్యుత్‌ను ఇష్టారాజ్యంగా సరఫరా చేస్తున్నారు. సమయపాలన లేకుండా కోత విధిస్తున్నారు. దీంతో పొలాలకు నీరందక పోవడంతో ఎకరం పొలం ఎండిపోయింది. అప్పులు చేసి సాగు చేపట్టాము. సంబంధిత అధికారులు స్పందించి వ్యవసాయానికి 18 గంటల విద్యుత్ సరఫరా చేయాలి.



–గద్దల మార్కు, కరివిరాల

ముస్లింల సామాజిక మార్పునకు ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడఅర్బన్ :ముస్లింల సామాజిర మార్పునకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. పట్టణ పరిధిలోని సాలార్జంగ్‌పేటలో రూ. 20లక్షలతో ఈద్గా ఆధునీకరణ పనులను ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మైనార్టీల జీవన ప్రమాణాలను పెంచేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదన్నారు. యువతకు ఉపాధి కల్పించేందుకు సబ్సిడీ రుణాలు అందిస్తోందన్నారు. ఈద్గాల ముజావర్‌లకు, ఇమాంలకు ప్రతి నెల గౌరవ వేతనం ఇస్తూ వారికుటుంబాలకు ఆర్థిక భరోసా ఇస్తున్నట్లు తెలిపారు. ఈద్గా వద్ద సమస్యను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే నిధుల నుంచి రూ. 20లక్షల మంజూరు చేసినట్లు తెలిపారు. కాగా అంతక ముందు కోదాడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి బైక్ ర్యాలీతో వచ్చారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, నాయకులు, కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యేను గజమాలతో సత్కరిస్తున్న ముస్లింలు

ప్రతి సోమవారం తహసీల్దారు కార్యాలయంలో ప్రజావాణి

నేరేడుచర్ల : కలెక్టర్ వెంకట్రావ్ ఆదేశాల మేరకు ప్రతి సోమారం తహసీల్దారు కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జరుగుతుందని ఎంపీడీఓ శంకరయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30గంటల నుంచి 1:30 గంటల వరకు ప్రజా సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.

బియ్యం, నిత్యావసర సరుకులు అందజేత

హుజూర్‌నగర్: హుజుర్ నగర్‌లోని ఒకటవ వార్డులో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వృద్ధురాలు తిరగమళ్ల పుష్పమ్మకు ఆదివారం జనచైతన్య ట్రస్ట్ సభ్యులు 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు వంశీ, సాయి, శివశంకర్, డి రమేష్, బీవీ శ్రీపతి, కాశీవిశ్వనాథ్, రమేష్, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

షర్మిల అరెస్టు తగదు

నడిగూడెం : వైఎస్సార్‌టీపీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్.షర్మిలను అరెస్టు చేయడం తగదని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కన్నెబోయిన రామారావు ఖండన వ్యక్తం చేశారు. ఆదివారం మండల పరిధిలోని రత్నవరంలో నిర్వహించిన విలేరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహబూబాబాద్‌లో శాంతియుతంగా పాదయాత్ర నిర్వహిస్తూ ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎత్తిచూపినందుకు షర్మిలను అరెస్టు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.

తారకరత్నకు నివాళి

కోదాడరూరల్ : సినీ నటుడు నందమూరి తారకరత్న మృతి అత్యంత బాధాకరమని పలువురు టీడీపీ నాయకులు అన్నారు. తారకరత్న మృతిపట్ల ఆదివారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉప్పగండ్ల శ్రీనివాసరావు, ముత్తినేని సైదేశ్వరరావు, నంబూరి సూర్యం, గుర్వయ్య, ఉన్నం హనుమంతరావు, జనపనేని కృష్ణారావు, శ్రీను తదితరులు ఉన్నారు.

గరిడేపల్లి : మండలంలోని కితవారిగూడెంలో ఆదివారం ఎన్‌టీఆర్ అభిమాని సంఘం ఆధ్వర్యంలో తారకరత్నకు ఘనంగా నివాళులు అర్పించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో పోలంపల్లి నాగేశ్వర్‌రావు, వీరాబాబు, లక్ష్మీనారాయణ, సురేష్, శ్రీనివాస్, రాంబాబు, అంజి, కళ్యాణ్, వెంకటేశ్వర్లు, శ్రవణ్, ఇమ్రాన్, సాయి, వినోద్, నాగయ్య, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

గరిడేపల్లి : మండలంలోని పోనుగోడు గ్రామానికి చెందిన కొండి నగేష్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. ఆ కుటుంబానికి అండగా ఉండేందుకు 2004–2005 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి నగేష్ స్నేహితులందరు కలిసి 35 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా నగేష్ కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో మిడిసెనమెట్ల నగేష్, కారింగుల రఘునాథం, మధు, నాగరాజు, పిట్టల హరికృష్ణ తదితరులున్నారు.

ఆర్థికసాయం అందజేత

మునగాల: మండల కేంద్రానికి చెందిన నాగుల నారాయణ గత నెల 20న సిద్దిపేట జిల్లా సిరిసిల్లాలో రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొన్న సంఘటనలో తీవ్రంగా గాయపడి ఇంటి వద్ద చికిత్స పొందుతున్నాడు. ఆదివారం పలువురు మిత్రులు ఆర్థిక సాయం అందించి ఆదుకున్నారు. వివరాలు.. మండల కేంద్రానికి చెందిన నాగుల నారాయణ 2002–2003విద్యా సంవత్సరంలో స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్య నభ్యసించాడు. మిత్రుడు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడని గుర్తించిరూ.37వేలు సేకరించి ఆదివారం అందచేశారు.

22న కవలల దినోత్సవం

కోదాడ: కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈనెల 22న ప్రపంచ కవల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు చలిగంటి రామారావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని తెలిపారు.

గేట్లు బహూకరణ

చిలుకూరు: మండలంలోని బేతవోలు వాసవీ కన్యాకాపరమేశ్వరీ దేవాలయానికి ఆదివారం కోదాడ వాసవీ కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో మామిళ్లపల్లి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం ఆయన భార్య సంపూర్ణ , కుటుంబ సభ్యులు రూ.50 వేలు విలువ చేసే నాలుగు గేట్లునుగ బహూకరించారు. కార్యక్రమంలో కోదాడ వాసవీ కపుల్స్ క్లబ్ అధ్యక్షులు అశోక్‌కుమార్ నాగజ్యోతి, సెక్రటరీ శ్రీనివాస్‌రావు పృదీభవనీ, కోషాధికారి శ్రీరంగం లక్ష్మణ్ భవాని, చల్లా విజయ్‌శేఖర్, జగిని ప్రసాద్, శ్రీనివాస్‌రావు, సతీష్, ఎస్ఎస్‌రావు, మధు పాల్గొన్నారు.

ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

కోదాడ: ఛత్రపతి శివాజీ 393వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం బీఎస్పీ ఆధ్వర్యంలో కట్టకొమ్ముగూడెం రోడ్డులో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర ఈసీ సభ్యుడు పిల్లుట్ల శ్రీనివాస్ మాట్లాడారు. గ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సాలె రామారావు, చింతల రమేష్, మధన్‌గౌడ్, జ్యోతి, రవి పాల్గొన్నారు.

నేరేడుచర్లలో..

నేరేడుచర్ల : ఛత్రపతి శివాజీ జయంతిని ఆదివారం హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేరేడుచర్ల పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి ప్రధాన కూడళ్లో శివాజీ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో హిందూ పరిరక్షణ సమితి అధ్యక్షులు పాల్వాయి రమేష్, సభ్యులు సైదులు, దేవిరెడ్డి నాగిరెడ్డి, పాల్వాయి పృథ్వీ, సతీష్, సురేష్, సూర్యతేజరెడ్డి, సత్యనారాయణరెడ్డి, నాగిరెడ్డి, వెంకటేశ్వర్లు, రాంమ్మూర్తి, నరేందర్‌రెడ్డి, పరమేష్‌శ్వర్‌రెడ్డి తదితరులున్నారు.

గరిడేపల్లిలో..

గరిడేపల్లి : మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో ఆదివారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలను యువకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కొలిపాక జగదీష్, సలిగంటి వాసు, మాలోతు కృష్ణ, సలిగంటి గణేష్, వేణుగోపాల్ తదితరులున్నారు.

కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలి

గరిడేపల్లి : గ్రామ పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన చేపట్టే చలో కలెక్టరేట్ కార్యాలయాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా నాయకులు యూసుఫ్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని సంఘం కార్యాలయలో చలో కలెక్టరేట్ కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. పెరుగుతున్న ధరలకు అనుగునంగా కార్మికులకు వేతనాలను పెంచాలన్నారు. వివిధ రంగాల్లో పని చేస్తున్న అసంఘటిత రంగ కార్మికుల కనీస వేతనాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఆ సంఘం నాయకులు నాగరాజు, వెంకన్న, సైదులు, బంటు సైదులు, నాగాచారి, వెంకరత్నం, రాజు, సైదులు, రమేష్ తదితరులున్నారు.


కరపత్రం విడుదల చేసి మాట్లాడుతున్న యాకుబ్

ఘనంగా కాళీమాత వార్షికోత్సవం


అన్నదానం చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

చిలుకూరు: చిలుకూరు మండలంలోని జానకీనగర్ గ్రామంలోని కాళీమాత ఆలయంలో ఆరో వార్షికోత్సవాన్ని ఆదివారం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం నుంచి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించారు. హోమాలు నిర్వహించారు. దేవాయలంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు భట్టు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు రత్నావత్ తిరుమల్, కోషాధికారి లాలు, కేవల్ పంత్, దేవోజీ, అభిషేక్, కరంచంద్, సక్రు, పాల్గొన్నారు.

భోజనశాల నిర్మాణానికి రూ.50 వేల వితరణ


భోజనశాల నిర్మాణానికి నగదు అందజేస్తున్న దాత రోహిత్

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయి మందిరంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో మంచిర్యాల జిల్లాకు చెందిన సామ లింగన్న కొడుకు రోహిత్ ఆలయ ఆవరణలో నిర్మించనున్న భోజనశాల నిర్మాణానికి రూ.50 వేలు ఆలయ కమిటీ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా దాతను ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షుడు మండవ వెంకటేశ్వరరావు, ప్రధానకార్యదర్శి అనంతుల కృష్ణయ్య, గౌరవసలహాదారుడు పసుపులేటి బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన కబడ్డీ పోటీలు

మునగాల: మహాశివరాత్రి సందర్భంగా మండల కేంద్రంలో ఘనీ యూత్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన గ్రామీణ స్థాయి కబడ్డీ పోటీలు ఆదివారం ముగిశాయి. మండల కేంద్రంలోని చెరువుగట్టు శివాలయం ప్రాంగణంలో నిర్వహించిన ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు దాతలు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పుల జానకిరెడ్డి, కూచిపూడి వెంకటేశ్వర్లు, సిరికొండ రాజేష్, గడ్డం వినోద్, చెరుకూరి బాబు, కబడ్డీ కోచ్, సీనియర్ క్రీడాకారుడు సాల రవి, మానుపాటి ఎలయ్య మానుపాటి నాగరాజు, కల్లె బోసు, అనంత నాగరాజు, వీరబాబు, శ్రీనివాస్, శివ పాల్గొన్నారు.


విజేతలకు బహుమతులు అందజేస్తున్న దాతలు

అ'పూర్వ' సమ్మేళనం


కోదాడ రూరల్ : నాటి గురువులతో విద్యార్థులు


నేరేడుచర్ల : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు


గరిడేపల్లి : సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

మునగాల: కోదాడ నియోజకవర్గ బీఆర్‌ఎస్ నాయకులు కన్మతరెడ్డి శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని శశిధర్‌రెడ్డి యువసేన నాయకులు రాయి రవి తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో జాబ్ మేళా పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో యువసేన సభ్యులు సుంకర శ్రీను, కోట వెంకటేశ్వర్లు, యల్లావుల సైదులు, జిల్లేపల్లి వంశీ, తాళ్లపాక వీరబాబు, తాళ్లపాక మధు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

నడిగూడెం : కోదాడలోని పెరిక భవన్‌లో ఈ నెల 25న కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని పలువురు శశిధర్‌రెడ్డి యువసేన నాయకులు కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఆ మెగా జాబ్‌మేళా వాల్‌పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో దున్నా ప్రవీణ్ కుమార్, నోసిన రవి, సాయి, పందిటి వంశీ, కరుణాకర్, సతీష్, సందీప్, మల్లిఖార్జున్ పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణం

మునగాల: మండల కేంద్రంలో గల శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో 45వ వార్షికోత్సవం సందర్భంగా నాలుగు రోజుల పాటు నిర్వహిస్తున్న వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణ మహోత్సవాల భాగంగా శనివారం రాత్రి శ్రీగోవిందమాంబ సమేత, జగద్గురు వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. తొలుత శ్రీగోవిందమాంబ, శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి వార్ల ఎదుర్కొళ్ల కార్యక్రమాన్ని పురవీధులలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


స్వామివారిని ఊరేగిస్తున్న భక్తులు

అన్నదానం...

శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణమహోత్సం సందర్భంగా ఆదివారం ఆలయం ఆవరణలో దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక పిఏసియస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ ప్రారంభించారు. సుమారు రెండువేల మందికి అన్నదానం చేసినట్లు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు ముత్యాల సత్యనారాయణ చారి తెలిపారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు ఇనుగుర్తి వీరాచారి, ముత్యాల కృష్ణమాచారి ముత్యాల ఓంకారం, ముత్యాల శివ దేవాలయ అర్చకులు ద్రోణా వెంకటాచారి, గ్రంథాలయ అభివృద్ది కమిటీ అధ్యక్షుడు నల్లపాటి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

జాతరలు పల్లె సంస్కృతికి నిలయాలు


ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే


ఎద్దుల పందేలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

హుజూర్‌నగర్ (చింతలపాలెం): జాతరలు తెలంగాణ పల్లె సంస్కృతికి నిలయాలు అని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. చింతలపాలెం మండలంలోని చింత్రియాలలో ఆదివారం శ్రీ వేణుగోపాల స్వామి, నీలకంఠేశ్వర స్వామి వారి దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేయించారు. మహాశివరాత్రిని పురస్కరించికుని ఏర్పాటు చేసిన వృషభ రాజుల బండ లాగుడు పోటీలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ చంద్రకళా, ఎంపీటీసీ సైదిరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ రంగాచారి, బచ్చు శ్రీనివాసరెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

చింతలపాలెం సర్పంచ్ ఆయేషా భర్త అమీర్ అస్వస్థతకు గురి కావడంతో ఎమ్మెల్యే సైదిరెడ్డి అమీర్‌ను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.

గంగమ్మకు మొక్కులు చెల్లించిన భక్తులు

మేళ్లచెరువు : మహాశివరాత్రి సందర్భంగా మండలకేంద్రంలో గంగమ్మ దేవాలయం నందు ఆదివారం గ్రామానికి చెందిన యాదవులు ఘనంగా మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన యాదవులు మంద గంపలు ఎత్తుకుని మేళ తాళాలతో ఊరేగింపుగా దేవాలయం వద్దకు చేరుకుని అమ్మవారికి పాలు పొంగళ్లు తో బోనాలు, మొక్కులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి వారితో కలిసి అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం పోతురాజు వద్ద యాట పోతులను బలి ఇచ్చి తమ మొక్కులు చెల్లించుకున్నారు . కార్యక్రమంలో జనిగ వెంకటేశ్వర్లు,భసవయ్య,శ్రీను,,చంద్రయ్య,లింగయ్య,శంభయ్య,వీరయ్య, బక్కయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే సమాజంలో గుర్తింపు

గరిడేపల్లి : క్రీడల్లో రాణిస్తేనే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో శ్రీఅరవింద ధాన్య మందిరం కమిటీ వారి ఆధ్వర్యంలో జరిగే జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ముందుగా కూతకు వెళ్లి క్రీడాకారులను ఉత్సాహ పరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు గ్రామ స్థాయి నుంచి మంచిగా ఆడి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపును తీసుకరావాలని అన్నారు. ప్రభుత్వం కూడా క్రీడలను ప్రోత్సహిస్తుందన్నారు. కార్యక్రమంలో కేవీకే కో ఆర్డినేటర్ బి. లవకుమార్, మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ సుందర్ నాగేశ్వర్‌రావు, ఎంపీటీసీ మేకల శ్రవంతి, శోభన్ బాబు, పీఏసీఎస్ చైర్మన్ గంటా సుధాకర్‌రెడ్డి, మాశెట్టి శ్రీహరితో పాటు పలువురు నాయకులు తదితరులున్నారు.

కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి కృషి


గౌడ భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

చిలుకూరు: గౌడ కులస్తుల కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణంకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం మండలంలోని నారాయణపురం గ్రామంలో తన నిధులు రూ. 8 లక్షలతో నిర్మించనున్న గౌడ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరక్టర్ కొండా సైదయ్య, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు జానివియా, మాజీ జెడ్పీటీసీలు గన్నా చంద్రశేఖర్, భట్టు శివాజీ నాయక్, రైతు సమన్వ సమితి మండల అధ్యక్షుడు దొడ్డా సురేష్‌బాబు, సీపీఐ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

హుజూర్‌నగర్: పట్టణంలోని హెచ్‌పీ బంకు సమీపంలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని జనసేన పార్టీ నాయకులు ఆదివారం ఆ బంకు యాజమన్యం వారికి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా నియోజక వర్గ నాయకులు సైదులు, హాసన్ మియా మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్ కోసం వచ్చే వారు రోడ్డు దాటే క్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. బంక్ కోసమే డైవర్షన్ రోడ్డు డైవర్షన్ ఏర్పాటు చేశారు కాబట్టి బంక్ యాజమాన్యం తమ బాధ్యతగా భావించి త్వరిత గతిన స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయించాలని వారు కోరారు. కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు జినాగ రాజు, బ్రహ్మం, కె శ్రీను, జి సత్యనారాయణ, నరేష్, పవన్, అల్లావుద్దీన్, క్రాంతి పాల్గొన్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం

హుజూర్‌నగర్ రూరల్ : మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో ఉన్న శ్రీ నల్లకట్ట సంతాన కామేశ్వరీ సమేత శంభులింగేశ్వర స్వామి, శ్రీసంతాన నాగేంద్ర సహిత పార్వతీ రామలింగేశ్వర స్వామి ఆలయాల్లో శనివారం రాత్రి 9 గంటలకు ఎదుర్కొళ్ల మహోత్సవంతో ప్రారంభమై అర్ధరాత్రి ఒకటింటి వరకు స్వామివార్ల కల్యాణాన్ని అత్యంత వైభవంగా జరిపించారు. అనంతరం శివపార్వతులకు అన్నాభిషేకం కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అదివారం శివపార్వతుల విగ్రహాలను గ్రామంలోని అయా వీధుల్లో మహిళల కోలాట ప్రదర్శనలతో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ షేక్ సలీమారంజాన్, ఆయా ఆలయాల చైర్మన్లు మంత్రిప్రగడ వెంకటేశ్వరరావు, చిమట సైదులు, ధాధికాఅరుణ్‌కుమార్ దెశ్‌ముఖ్, మంత్రిప్రగడ అప్పారావు, వెంకయ్య, ప్రధాన అర్చకులు బలరామశర్మ, గుంటి రవీంద్రా చార్యులు, చిన సైదులు, రాములు పాల్గొన్నారు.


కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లయ్య యిదవ్


బూరుగడ్డలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు


గరిడేపల్లి : స్వామివారి ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

నడిగూడెంలో..

నడిగూడెం : మండల పరిధిలోని వల్లాపురం రెవెన్యూ పరిధిలో ఉన్న గట్టుపై ఉన్న శ్రీ బాకోటేశ్వరసామి ఆలయంలో ఆదివారం బాలకోటేశ్వరస్వామి కళ్యాణమహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా స్వామి వారిని ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జక్కేపల్లి గ్రామంలో ఊరేగించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : మండల పరిధిలోని తొగర్రాయిలో గల ప్రాచీన భ్రమరాంభ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి వేడుకలలో భాగంగా పార్వతీ పరమేశ్వరుల కల్యాణ మహోత్సవ వేడుకను శనివారం రాత్రి అత్యంత వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని పల్లకిలో స్వామి వారిని నంది వాహనంపై వేచింప చేసి దివిటీ ఉత్సవం, ఎదుర్కోళ్లు ఊరేగింపు చేసి కల్యాణ వైదిక క్రతువును జరిపారు. కార్యక్రమంలో సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ, అర్చకులు రెంటాల పుల్లేశ్వరశర్మ, కమిటీ సభ్యులు నందుల శాస్త్రీ, హనుమంతరావు, వెంకటేశ్వర్లు, నాగరాజు, నర్సయ్య, కోటేశ్వరరావు, మధు, కొండలు, యాదగిరి, రామారావు ఉన్నారు.

మఠంపల్లి: మట్టపల్లి క్షేత్రంలో గల శివాలయంలో శ్రీపార్వతీరామలింగేశ్వరస్వామి కల్యాణాన్ని శనివారం అర్ధరాత్రి శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శ్రీస్వామి వారికి మహాన్యాసపూర్వక ఏకాదశ మహారుద్రాభిషేకం చేపట్టారు. అదేవిదంగా మడలంలోని చౌటపల్లి, యాతవాకిల్ల, మఠంపల్లి శివాలయాలలో కూడా శివపార్వతుల కల్యాణోత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, అర్చకులు దుర్గాప్రసాద్‌శర్మ, లక్ష్మీనరసింహమూర్తి,ˇసను బ్రహ్మణ్యం,ˇసతా రామా చార్యులు, రాజేష్ అదిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : నేరేడుచర్లలోని శివాలయంలో శనివారం రాత్రి మహాశివ రాత్రి పర్వదినం సందర్భంగా శివపార్వతుల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి కల్యాణం, పవళింపు సేవ, ఉరేగింపు కార్యక్రమాలను నిర్వహించారు. మహోత్సవానికి భక్తులు భారీగా తరలివచ్చారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రాచకొండ కోటేశ్వర్‌రావుతో పాటు భక్తులు తదితరులున్నారు.

కల్యాణ మూర్తుల ఊరేగింపు

గరిడేపల్లి : గరిడేపల్లి మండలంలోని కీతవారిగూడెంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం కల్యాణ మూర్తులను నందివాహనంపై ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపును విశేషంగా నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు కొంగరి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కీత శ్రీనివాస్, గతోడుపునూరి కృష్ణమూర్తి పాల్గొన్నారు.